


# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

శనివారం 29 - 03 - 2025

4 పేజీలు




# ఏపీలో పర్యాటకానికి పెద్ద పీట







- సూర్యలంక బీచ్ లో పర్యావరణాన్ని కాపాడుతూనే పర్యాటకానికి పెద్దపీట
- బ్లూఫ్లాగ్ బీచ్ గా సూర్యలంక బీచ్ ను రూపాంతరం చెందిస్తామన్న మంత్రి దుర్గేష్
- బాపట్ల జిల్లా అవిడి గ్రామంలో వి రిసార్ట్స్ లో వాటర్ పార్క్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- పర్యాటకుల భద్రతకు,అంతర్జాతీయ ప్రమాణాలకు పెద్దపీట వేస్తున్న వి రిసార్ట్స్ యాజమాన్యానికి అభినందన
- చీరాల, బాపట్ల మధ్యలో టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని వెల్లడి

గుంటూరు మార్చి 28 మనం బ్యూరో కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ స్కీం 2.0 ద్వారా మంజూరైన రూ.97.52 కోట్ల నిధులతో సూర్యలంక బీచ్ లో అధునాతన సదుపాయాలు కల్పించి, మరింత సుందరంగా తీర్చిదిద్ది బ్లూఫ్లాగ్ బీచ్ గా రూపాంతరం చెందించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శుక్రవారం బాపట్ల జిల్లా పర్యటనకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ అవిడి గ్రామంలో వి వాటర్స్ వాటర్ పార్క్ ను ప్రారంభించారు. అంతకుముందు మంత్రి కందుల దుర్గేష్ కు స్థానిక శాసనసభ్యులు వేగేశ్న నరేంద్రవర్మ, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇప్పటికే పీపీపీ విధానంలో పెట్టుబడులకు పలువురు ఇన్వెస్టర్లకు ఆహ్వానం పలికామన్నారు. అందులో భాగంగా నేడు వి రిసార్ట్స్ పేరుతో బాపట్లలో అధునాతనమైన రిసార్ట్స్ నిర్మించి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వాటర్ స్పోర్ట్స్ ప్రవేశపెట్టి, భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేసి పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నందుకు అధినేత సందీప్ ను మంత్రి దుర్గేష్ అభినందించారు. చాలా మంది రిసార్ట్స్ ఏర్పాటుకే పరిమితం అవుతారు కానీ ఇలాంటి యాక్టివిటీస్ ప్రవేశపెట్టడం అరుదు అన్నారు. ఒక రోజు కుటుంబం అంతా సంతోషంగా గడిపేలా వసతులు కల్పించడం బాగుందన్నారు. పీపీపీ విధానంలో వి రిసార్ట్స్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అద్భుతమైన ప్రకృతి రమణీయత కలిగిన బాపట్ల ప్రాంతంలో వి రిసార్ట్స్ ఏర్పాటు చేయడంతో మరింత శోభ చేకూరిందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చే పర్యాటకులు ఈ రిసార్ట్స్ ను వినియోగించుకోవాలని సూచించారు. బాపట్ల, చీరాల సమీపంలో ఏర్పాటు చేసిన వి- రిసార్ట్స్ పర్యాటకులకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచుతుందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. వాటర్ స్పోర్ట్స్ కార్యక్రమం ప్రారంభోత్సవంలో తనను భాగస్వామ్యం చేసినందుకు మంత్రి దుర్గేష్ సంతోషం వ్యక్తం చేశారు.త్వరలోనే చీరాల-బాపట్ల మధ్య ఉన్న ప్రాంతాన్ని టూరిజం సర్క్యూట్ గా చేసేందుకు సన్నాహాలు చేస్తామన్నారు.గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగం అడుగంటి పోయిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంలో పర్యాటక రంగం అద్భుతమైన ప్రగతి సాధిస్తుందన్నారు. అందుకు నిదర్శనంగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సూర్యలంక బీచ్ కు రూ.97 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఈ నిధులతో సూర్యలంక బీచ్ లో పర్యావరణ విద్య, పరిశుభ్రత, టాయిలెట్స్, బట్టలు మార్చుకునే గదులు, వ్యర్థాల నిర్వహణకు విధానం తదితర అంశాలకు ప్రాధాన్యతనిస్తామన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూనే పర్యాటకానికి పెద్దపీట వేస్తామన్నారు.తద్వారా చీరాల, బాపట్ల నియోజకవర్గంలో భారీ ఎత్తున ఉపాధి కల్పించనున్నామన్నారు. బాపట్ల, చీరాల ప్రాంతాలు పర్యాటక రంగానికి ఉపయోగపడే ప్రాంతాలని ఇటీవల జరిగిన అసెంబ్లీలో శాసనసభ్యులు నరేంద్ర వర్మ, కొండయ్యలు అడిగారని మంత్రి దుర్గేష్ అన్నారు. వాళ్లు అడిగిన 15 రోజుల్లోనే సూర్యలంక బీచ్ అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు రావడం జరిగిందన్నారు. ఇందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయశాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఇతోధికంగా కృషి చేయడం జరిగిందన్నారు.అదే విధంగా తాను పలుమార్లు ఢిల్లీ వెళ్లిన సందర్భంలో బీచ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయమని కోరడం ..ఇలా సమిష్టి కృషితో బాపట్ల సూర్యలంక బీచ్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు.రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్ లకు పెద్దపీట వేస్తున్నామన్నారు. పర్యాటకులు ఏదైనా ఒక ప్రాంత పర్యటనకు వస్తే రెండు మూడు రోజులు గడిపేలా మౌలిక వసతులు కల్పించి, చుట్టూ ఉన్న ప్రాంతాలను సందర్శించేలా సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో టెంపుల్ టూరిజంతో పాటు బీచ్, అగ్రి, మెడికల్, అడ్వెంచర్, స్పోర్ట్స్, వెల్ నెస్ తదితర విభిన్న టూరిజం ప్రక్రియలను ప్రవేశపెడుతున్నామన్నారు. తద్వారా రాష్ట్రానికి ఆదాయంతో పాటు పర్యాటకులకు ఆహ్లాదం కలుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఏ ఇజం ఉండదు టూరిజం మాత్రమే ఉంటున్న సీఎం ఆలోచనకు కార్యరూపం దాల్చుతామన్నారు.టూరిజం ద్వారా భారీగా ఉద్యోగాల కల్పన చేపడుతామన్నారు. 2014-19లో సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పర్యాటక రంగంలో అద్భుతమైన ప్రగతి సాధించామన్నారు. 2019-24 మధ్యలో పర్యాటక రంగం కుంటుపడిందన్నారు.నాటి పర్యాటక మంత్రి చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత దూషణలకే ప్రాధాన్యమిచ్చారు తప్ప పర్యాటక రంగ ప్రగతిని పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం అనుక్షణం పర్యాటక రంగం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు సూచించనట్లు రాబోయే 4 ఏళ్ల కాలంలో రాష్ట్రంలో 50వేల గదులు ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశ్న నరేంద్రవర్మ, చీరాల ఎమ్మెల్యే కొండయ్య, గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు స్వాములు, బాపట్ల సమన్వయ కర్త శ్రీమన్నారాయణ, వి రిసార్ట్స్ అధినేత సందీప్, భాస్కర్, కుటుంబీకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోళ్లు

వచ్చే ఖరీఫ్ నాటికి ఆర్ ఎస్ కె లకు ప్రత్యేక శిక్షణ

రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ సభ్యులతో మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశం





విజయవాడ, 28 మార్చి మనం ప్రతినిది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ 227వ బోర్డు సమావేశం విజయవాడ కానూరు సివిల్ సప్లై భవనంలో జరిగిందిమంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, సివిల్ సప్లై కార్పొరేషన్ ఎండి మంజీర్ జిలాని, కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ సభ్యులు బోడపాటి శ్రీధర్, కడాలి ఈశ్వరి, పద్మజ, ఆనంద్, కోటి, పట్టాభి, తోట పార్థసారథి, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు సంస్థ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు ఉంటాయని మంత్రి పేర్కొన్నారు.అందరూ గర్వపడే విధంగా ధాన్యం కొనుగోలు జరిగిందన్నారు. వచ్చే ఖరీఫ్ నాటికి ధాన్యం కొనుగోలు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి లకు ట్రైనింగ్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.ఈ ఖరీఫ్ సీజన్లో 5,61,216 మంది రైతుల నుంచి 35,48,724 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అందుకుగాను 8,138 కోట్ల రూపాయలు నగదు రైతులు ఖాతాలో జమ చేయడం జరిగింది.ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు.ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయడానికి దీపం-2 పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకంలో తొలి ఉచిత సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు (మార్చి 31, 2025) వరకే గడువు ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు దీపం-2 పథకం ద్వారా 98 లక్షల మంది లబ్ధిదారులు మొదటి ఉచిత సిలిండర్‌ను పొందారని ఆయన వివరించారు.సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయబడతాయి. నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకోవచ్చు.పట్టణ ప్రాంతాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ డెలివరీ అందించబడుతుంది. డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన మొత్తం లబ్ధిదారుల ఖాతాలో తిరిగి జమ అవుతుంది.ఈ పథకానికి సంబంధించిన ఏవైనా సమస్యలు, సమాచారం లోపం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1967 కి కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని వివరించారు.

### ప్రైవేటు గోడౌన్‌ల వద్ద కెమెరాలు గ్రీన్ హౌస్ గోడౌన్‌లుగా మార్పు

**రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, రవాణా, భద్రత మరియు నిర్వహణను సమర్థవంతంగా చేయడమే లక్ష్యంగా ప్రైవేటు గోడౌన్**

వద్ద కెమెరాల ఏర్పాటు గోడౌన్‌లో ఉన్న సరుకు నిల్వ, భద్రతను టెక్నాలజీ ద్వారా పర్యవేక్షించేందుకు ప్రతి గోడౌన్ వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం. అదేవిధంగా ప్రతి గోడౌన్ పైభాగంలో సోలార్ ప్యానెల్‌లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సాహం జరుగుతుందన్నారు.విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా హాస్టల్స్ లకు లక్ష 14 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.తృణధాన్యాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.. త్వరలో చౌక ధర దుకాణాల నుంచి రాగి, కొర్రలు, సజ్జలు అందించే విధంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది.. దీనిపై విధివిధానాలు త్వరలో ప్రకటిస్తామన్నారు.అదేవిధంగా తృణధాన్యాల ఉత్పత్తి పెంచేందుకు, రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ ఐసీయూ 50 బెడ్స్ ఏర్పాటుకు నిధులు మంజూరు



.కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

భీమవరం మార్చి 27 మనం న్యూస్ :భీమవరం ఏరియా ఆసుపత్రికి పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకంలో క్రిటికల్ కేర్ ఐసీయూ 50 బెడ్స్ ఏర్పాటుకు 23 కోట్ల 75 లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడంతో ఏప్రిల్ నెలలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. శుక్రవారం భీమవరంలోని బీజేపీ నరసాపురం పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ భీమవరం ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ ఐసీయూ 50 బెడ్స్ ఏర్పాటు చేయటం వల్ల జిల్లా వాసులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఇప్పటివరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలలో క్రిటికల్ కేర్ ఐసీయూ బెడ్స్ లేకపోవడం వల్ల ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి అత్యవసర చికిత్స కోసం పేషెంట్లను తీసుకొని వెళ్లవలసిన పరిస్థితి ఉందని ఉందన్నారు. భీమవరంలో క్రిటికల్ కేర్ ఐసీయూ 50 బెడ్స్ విభాగం ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను ఢిల్లీలో కలిసి తాను గత డిసెంబర్ పదో తేదీన విజ్ఞప్తి చేయడం జరిగిందని, అడిగిన వెంటనే స్పందించి భీమవరంలో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటుకు సహకారం అందించిన మంత్రి సత్య కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఏప్రిల్ నెలలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించి త్వరగా నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూస్తామన్నారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా తాడేపల్లిగూడెం, భీమవరం టౌన్, నర్సాపురం రైల్వే స్టేషన్లలో అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ కు 32 కోట్ల 37 లక్షలు రూపాయలతో అమృత్ భారత్ పథకంలో పనులు జరుగుతుండగా ఇప్పటికీ 55% పనులు జరిగాయన్నారు. ఎన్ హెచ్ 165 బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేందుకు నేషనల్ హైవే అధికారులతో ఢిల్లీలో సమావేశం నిర్వహించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాల ప్రకారం పీఎం గతిశక్తి అధికారులకు నివేదికను సమర్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా సిఎస్ఆర్ నిధులను నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తీసుకురావడం జరిగిందని, మరిన్ని నిధులను సాధించి అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీనివాస వర్మ తెలిపారు. అలాగే చెన్నై నుండి విజయవాడ వరకు నడుస్తున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు నర్సాపురం వరకు నడపాలని కేంద్ర రైల్వే మంత్రితో పాటు ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందని అయితే కొన్ని సాంకేతిక సమస్యలు వల్ల అది ఆలస్యమవుతోందని, త్వరలోనే నర్సాపురం నుండి చెన్నైకు వందే భారత్ రైలుకు ప్రయత్నిస్తున్నామన్నారు. నాగర్ సోల్ ఎక్స్ప్రెస్ వీరవాసరంలో హాల్ట్ కోసం, తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్లో హైదరాబాద్ నుండి విశాఖపట్నం వెళ్లే వన్దే భారత్ రైలు హాల్ట్ కోసం కూడా ప్రయత్నిస్తున్నానని కేంద్రమంత్రి వర్మ తెలిపారు.

# ప్రభుత్వ లిక్కర్ పాలసీకి తూట్లుపొడుస్తున్న సిండికేట్ మాఫియా


**బార్ లను తల్పిస్తున్న మద్యం షాప్లు, పర్మిషన్ లేకున్నా పర్మిట్ రూమ్ ఏర్పాటు.**

**గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాప్ ల నిర్వహణ.**

**బెల్ట్ షాప్ వద్ద అదనంగా 30/- రూపాయలు చెల్లించాల్సిందే.**

**99/-రూ క్వాటర్ బాటిల్ కావాలా అయితే బెల్ట్ షాప్ కి వెళ్లాల్సిందే.**

**మామూళ్ళ మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు.**





కొత్తపేట మార్చి 28 మనం న్యూస్. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా తీసుకొచ్చిన మద్యం పాలసీని, సిండికెట్ మాఫియా (అధికార, విపక్ష) నేతలు కలిసి నీరుకారేలా చేస్తున్నారు. గత ప్రభుత్వంలో సామాన్యునికి ఇబ్బందిపేట్టేలా మద్యం ధరలు పెంచుకోంటూ పోతే అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మేము అధికారంలోకి రాగానే క్వాలిటీ తో కూడిన మధ్యాన్ని సామాన్యుడు సైతం త్రాగగలిగే రేట్లకు అందుబాటులో కి తెస్తామని హామీ ఇచ్చారు, అలాగే అధికారాన్ని దక్కించుకొన్నారు. ఇచ్చిన మాట చొప్పున మద్యం రేట్లు తగ్గించారు కూడా. ఇదే క్రమంలో 99/- రూపాయలకు క్వాటర్ బాటిల్ అందుబాటులో కి తెచ్చారు. ఇక్కడే సిండికేట్ లు తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారు. 99/- రూపాయల క్వాటర్ బాటిల్ షాప్ లో అమ్మకుండా, తమ అనుచరులు ద్వారా బెల్ట్ షాప్ లు నిర్వహించి అక్కడ మాత్రమే అమ్మేలా చేస్తున్నారు. బెల్ట్ షాప్ కి 99/-రూపాయలకి అదనంగా 10/- రూపాయలు కలిపి 110/-రూపాయలకి అమ్ముతున్నారు. బెల్ట్ షాప్ వాళ్ళు 110/-రూపాయలకి అదనంగా 20/-రూపాయలు కలిపి 130/- రూపాయలకి విక్రాయిస్తున్నారు. ఇదే కాకుండా షాప్ వాళ్ళు బెల్ట్ షాప్ కి 10/-రూపాయలు అదనంగా తీసుకోవడం వల్ల బెల్ట్ షాప్ వద్ద త్రాగే వాళ్ళు అదనంగా 30/- రూపాయలు చెల్లించాల్సి వస్తుందని సామాన్యుడు వాపోతున్నాడు. ముఖ్యమంత్రి బెల్ట్ షాప్ లు నిర్వహించవద్దని చాలాసార్లు మద్యం విక్రయదారులకు చెబుతున్నప్పటికి గ్రామాల్లో వీధికో బెల్ట్ షాప్ దర్శనమిస్తున్నాయి. ఒకవేళ ఎవరైనా సిండికెట్ లో లేకుండా బెల్ట్ షాప్ నిర్వహిస్తే సిండికెట్ వాళ్ళు అమ్మే వాళ్ళ వివరాలు ఎక్సైజ్ శాఖ అధికారులకు ఇస్తారని వాళ్ళ పై మాత్రమే ఆ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. కొన్ని చోట్ల మెయిన్ షాప్ వద్ద కూడా లూజ్ అమ్మకాలు అమ్ముతూ బార్ల కు తీసిపోకుండా నిర్వహిస్తున్నారు. ఈ మధ్య కాలంలో కొత్తపేట మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా సిజ్ చేసిన మద్యం షాప్ ను షాప్ యాజమాన్యం తెరిచి, షీల్డ్ వేసిన మధ్యాన్ని బెల్ట్ షాప్ వారికి విక్రాయిస్తుండగా కొత్తపేట ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకొన్నప్పటికి తూతు మంత్రంగా చేసి యాజమాన్యం వారిని తప్పించారని నానుడి. ఈ విధంగా బెల్ట్ షాప్ లు విచ్చలవిడిగా వెలయడానికి కారణం షాప్ ను దక్కించుకొన్న యజమానులు ఎక్కువశాతం మండల కేంద్రాల్లోనే షాపులు ఏర్పాటు చెయ్యడం కూడా బెల్ట్ షాప్ లు నిర్వాహనానికి కారణంగా చెప్పొచ్చు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వాతికి నిర్వాన్ యూనివర్సిటీ పీహెచ్డీ



భీమవరం మార్చి 27 మనం న్యూస్ : స్థానిక ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న సామంతపూడి స్వాతికి పంజాబ్ లోని నిర్వాన్ యూనివర్సిటీ నుండి ఈసీఈ లో డాక్టరేట్ అందుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణంరాజు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం తరపున వైస్ ప్రెసిడెంట్ ఎస్వి రంగరాజు డాక్టర్ స్వాతిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి మాట్లాడుతూ నిర్వాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ నిర్మల్ శర్మ పర్యవేక్షణలో, కో గైడ్ గా డాక్టర్ నీరజ ఆధ్వర్యంలో "డిజైన్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఎఫిషియన్ట్ అర్థమెటిక్ అండ్ లాజిక్ యూనిట్ యూజింగ్ ఫిన్ పెట్ టెక్నాలజీ" అనే అంశంపై తాను చేసిన పరిశోధనకు గాను నిర్వాన్ యూనివర్సిటీ పీహెచ్డీ ప్రధానం చేసింది అన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా. ఎం జగపతి రాజు, ఈసీఈ ఇన్చార్జి హెడ్ ప్రొఫెసర్ జీవి పద్మారావు డాక్టర్ స్వాతిని అభినందించారు.

## గొల్లప్రోలు నగర పంచాయతీ సమావేశం లోఅవినీతిఅధికారులపైసభ్యులఆగ్రహం






గొల్లప్రోలు.మార్చి 29 మనంన్యూస్.గొల్లప్రోలునగర పంచాయి తీ.కార్యాలయంనందుశుక్రవారం ఉదయం 11గంటలకు చైర్ పర్సన్ గండేటి మంగతా యారు అధ్యక్షతన నిర్వహించే నగర పంచాయతీ సాధారణ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు గంట అప్పలస్వామి 12వ వార్డు కౌన్సిలర్ గు ళ్ళ సుబ్బయ్య 10 వార్డు కౌన్సిలర్ మొగలి దొరబాబు గొల్లప్రోలు నగర పంచాయతీఅధికారులఅవినీతిపైప్రశ్నల వర్షంకురిపించారు గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో అనధికార లేఅవుట్లపై సమాధానం చెప్పాలంటూ కౌన్సిల్ సభ్యులు నగర పంచాయతీ అధికారులను నిలదీయడంతో సమావేశ ఆసక్తికరంగా మారింది వివరాల్లోకి వెళితే సభ్యులు అడిగినా ప్రశ్నలకు సమాధానం చెప్పవలసినగొల్లప్రోలునగర పంచాయితీ కమిషనర్ కన్నారావు హాజర్ కాకపోవడం తో.సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు ఇదే ప్రక్రియ 4..5. కౌన్సిల్ సమా వేశాల నుండి నగర పంచాయతీ అధికా రులు తప్పించుకోవటం పరిపాటిగా మారింది.దీనికిఅన్నితానై వ్యవహరిస్తున్న గొల్లప్రోలు నగరపంచాయతీ చైర్ పర్సన్ మంగతాయారు భర్త 17వ వార్డు కౌన్సిల ర్ గండేటి శ్రీరామ మూర్తి సభ్యులకు సర్ది చెప్పే విధంగా ప్రయత్నించగా వైసీపీ టిడిపి పార్టీకి చెందిన సభ్యులు కమిషన ర్ లేకుండా సమావేశం ఏర్పాటు చేయడ మేటని మిగిలిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు సమావేశంలో అడిగిన ప్రశ్నలకు బదులు ఇచ్చేది ఎవరని నిలదీశారు. దీనిపై సమావేశం నుండి కౌన్సిల్ సభ్యులు వాక్ అవుట్ చేస్తూ సమావేశాన్ని అర్ధాంతరం గా నిలిపి వేయాలని కమిషనర్ హాజర్ వలసిందేన ని. డిమాండ్ చేశారు దీనిపై చైర్ పర్సన్ గండేటి మంగతాయారుఆధ్వర్యంలో ఇదే రోజుశుక్రవారంసాయంత్రం,4 గంటలకు నగర పంచాయతీ అధికారులు సమావే శాన్నివాయిదావేశా రు... సమావేశం అనంతరం వైయస్సార్ పార్టీ కౌన్సిలర్ గంట అప్పలస్వామి నగర పం చాయతీ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని లెక్కల తో సహా ఎండగట్టారు నాలుగు గంటలకు సమావేశంలో గొల్లప్రోలు నగర పంచాయతీ అవినీతి అధికారుల బండారం బయట పెడతానని పత్రికా ముఖంగాకౌన్సిలర్అప్పలస్వామితెలి పారు,,, .

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సమగ్ర విచారణ జరపాలి

**జరిగింది ప్రమాదం కాదు, హత్యే.కొత్తపేట నియోజకవర్గ పాస్టర్ల ఫెల్లోషిప్ డిమాండ్.**





ఆత్రేయపురం మార్చి 28 మనం న్యూస్. తెలుగు రాష్ట్రాల్లో, క్రైస్తవ సమాజంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి తీరని లోటని ఒక ధ్రువతార రాలిపోయిందని కొత్తపేట నియోజకవర్గ పాస్టర్ల ఫెల్లోషిప్ అధ్యక్షులు అన్నారు. అయన మృతికి సంతాపంగా సి.డబ్ల్యూఎస్, ఇవాంజెలికల్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో జరిగిన శాంతి ర్యాలీలో వేలాదిగా క్రైస్తవులు పాల్గొని, క్రొవత్తులు వెలిగించి ఆత్రేయపురం గ్రామంలో గల లూథరన్ చర్చి నుండి ఆత్రేయపురం మెయిన్ రోడ్డు రేవు వరకు శాంతి ర్యాలీ నిర్వహించి, ప్రవీణ్ పగడాల కు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజుల క్రిందటే పాస్టర్ ప్రవీణ్ పగడాల సోషల్ మీడియాలో మాట్లాడుతూ మతోన్మాదులుతో తనకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాల్సిందిగా కొరరన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ ఆయనకు రక్షణ కల్పించలేదని విమర్శించారు. ఆయన చనిపోయిన రోజు నుండి పోస్టుమార్టం సమయం వరకు పూర్తి పరిణామాలు చూస్తుంటే అనుమానం కలగక మానదన్నారు. అయన మరణం ప్రమాదవ సాత్తు జరిగినట్టు లేదని, మతోన్మాదులే ఆయనను హతమార్చి ఉండొచ్చని, పోలుసులు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా సమగ్ర విచారణ జరిపి చనిపోయిన ప్రవీణ్ కుటుంబ సభ్యులకు, క్రైస్తవ సంఘాలకు భరోసా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఒకవేళ సరైన న్యాయం జరగలేదని అనిపిస్తే యావత్ క్రైస్తవ సమాజం న్యాయం జరిగే వరకు ప్రభుత్వం పై న్యాయ పోరాటం చెయ్యడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఆత్రేయపురం మండల పాస్టర్ ఫెల్లోషిప్ సభ్యులు, సంఘస్తులు, యూత్ వారు అధికసంఖ్యలో పాల్గొని నినదించారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను సత్కరించిన దళిత నేతలు.



జగ్గంపేట మార్చి 28: మనంన్యూస్ .ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంతో ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ కట్టుబడి అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ జగ్గంపేట మండలం ఇర్రిపాకలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ కార్యనిర్వహార్ కార్యదర్శి ధారా ఏసురత్నం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఫలితముగా వర్గీకరణ జరిగింది దీనికి ఆధ్యుడు గౌరవనీయులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ జగ్గంపేట శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ ని సత్కరించుకున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పూర్తి సహాయ సహకారాలు అందించినందుకు జగ్గంపేట నియోజకవర్గం ఎంఆర్పిఎస్ నాయకులు తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాదిగ కాకాడ నూకరాజు మాదిగ, దూలపల్లి వెంకటరమణ మాదిగ, చీకట్ల నాగరాజు మాదిగ, ఆరుగొల్లు పండు మాదిగ, ధారా సుందరావు మాదిగ, మిట్టపల్లి సుధీర్ మాదిగ, ఆకుమర్తి సాల్మన్ రాజ్ మాదిగ, ప్రసాద్ మాదిగ, యర్రంపాలెం సర్పంచ్ బాదంపూడి ప్రకాష్ మాదిగ, గోకవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్త చిట్టిబాబు, వెదురుపాక మాజీ సర్పంచ్ బొట్ట రామకృష్ణ, చీకట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సహకార సంఘాలకు ప్రభుత్వ ప్రోత్సాహం

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**





జగ్గయ్యపేట మార్చి 28 మనం న్యూస్దివ్యాంగులు సంఘటింతంగా ఉండి వారి ఆర్థిక ,సామాజిక అభివృద్ధి కోసం స్వయం సహకార సంఘాలుగా ఏర్పడేందుకు ప్రభుత్వం తరపున ప్రోత్సహిస్తామని జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీ రాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. శుక్రవారం నాడు జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ లో అలింకో మరియు స్వయం శక్తి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో జరిగిన దివ్యాంగులకు ఉపకరణములు పంపిణీ చేయు కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

### ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ.

దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో సంఘటితంగా ఉండాలని, సహకార సంఘాలుగా ఏర్పడి వారే ఓ బ్యాంకు గా అభివృద్ధి అయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ సహాయం తో పాటు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా స్వయం శక్తి సంస్థ అధ్యక్షుడు వడ్డేపూడి ఉమామహేశ్వరరావు సంఘం తరపున కోరిన దివ్యాంగుల కు కార్యాలయం కోసం స్థలం ఇచ్చి ప్రభుత్వ నిధులతో భవనం నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. స్వయం శక్తి సంఘం చీఫ్ కో ఆర్డినేటర్ కరణం లుగేంద్ర పిళ్ళై మాట్లాడుతూ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి కోసం పొదుపు, ఉపాధి అవసరములకి అవసరమైన రుణ సదుపాయాల కోసం సహకార సమాఖ్యలు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తామన్నారు. స్వయం శక్తీ అధ్యక్షుడు వడ్డేపూడి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న 6000 పెన్షన్ కు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే దివ్యాంగులకోసం ఓ ప్రత్యేక సహకార సంఘం ఏర్పాటు చేయనున్నామని ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు కావలని కోరారు. జగ్గయ్యపేట పరిసరాలలో ఉన్న పరిశ్రమల కార్పొరేట్ సోషియల్ రెస్పాసిబిలిటి (సి.ఎస్.ఆర్)నిధుల ద్వారా సహాయ సహకారాలు అందివ్వాలని కోరారు.అందుకు శాసన సభ్యులు సానుకూలంగా స్పందించారు

### 127 మంది దివ్యాంగులకు ఉపకరణముల పంపిణీ

అలెంకో మరియు స్వయం శక్తి సంస్థ అనుసంధానంతో జిల్లా సహాయ సంచాలకులు కామరాజు చొరవ తీసుకొని 127 మంది దివ్యాంగులకు శాసన సభ్యులు శ్రీరాం రాజ గోపాల్ ద్వారా సుమారు 15 లక్షల విలువ కలిగిన ఉపకరణాలు పంపిణీ చేయడం జరిగింది. మూడు చక్రాల బండ్లు,బ్యాటరీ తో నడిచే మోటరు సైకిళు ్ళ, వీల్ ఛైర్స్ ,చెవిటి మిషన్లు మరియు.ఇతర ఉపకరణలు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం దివ్యాంగులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య భోజనాలను ఏర్పాటు చేసి వారికి తన చేతులు మీదుగా భోజనాలను అందజేశారు.మూడు చక్రాల బండ్లు,బ్యాటరీ తో నడిచే మోటరు సైకిళ్ళు, వీల్ ఛైర్స్ ,చెవిటి మిషన్లు మరియు.ఇతర ఉపకరణలు విజయవాడ నుంచి జగ్గయ్యపేటకు తీసుకురావడానికి ట్రాన్స్పోర్ట్ ఏర్పాటు చేసినందుకుఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు.బిఈ కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా సహాయ సంచాలకులు కామరాజు, స్వయం శక్తి సంఘం అధ్యక్షుడు వడ్డేపూడి ఉమామహేశ్వరరావు, కార్యదర్శి విజయలక్ష్మి, చీఫ్ కో ఆర్డినేటర్ కరణం లుగేంద్ర పిళ్ళై,మైనేని రాధా, కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, నకిరకంటి వెంకట్, గొట్టే నాగరాజు మరియు నాయకులు గింజుపల్లి కృష్ణ, ముండ్లపాటి ప్రభాకర్, గోనుగుంట్ల ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన బిటి యాక్ట్ ను రద్దు చేయాలి







గాంధీనగర్ మార్చ్ 28 మనం న్యూస్:బీహార్ రాష్ట్ర ప్రభుత్వం బౌద్ధులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన 1949లో అమలు చేసిన బిటి యాక్ట్ ను రద్దు చేసి మహాబోధి-మహావిహార్ ఆలయంపై పూర్తి బాధ్యత బౌద్ధులకు అప్పగించాలని ది బుద్ధిస్ట్ సోసైటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వై. హరిబాబు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బుద్ధగయ మహా బోధి, మహా విహార్ విముక్తి సాధనకై గాంధీనగర్ అలంకార్ ధర్నా చౌక్ వద్ద ది బుద్ధిస్ట్ సోసైటీ ఆఫ్ ఇండియా - ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మహాజ్ఞాన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో క్రిస్టియన్, ముస్లిం, సిక్కు గురువులు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వై. హరిబాబు మాట్లాడుతూ, బీహార్ రాష్ట్ర ప్రభుత్వం 1949లో అమలు చేసిన బిటి యాక్ట్ బౌద్ధులకు తీవ్ర అన్యాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ చట్టం కారణంగా బౌద్ధులకు సంబంధించిన మహాబోధి-మహావిహార్ ఆలయ ధర్మకర్తలుగా హిందువులు నియమితులవుతూ, బౌద్ధుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా పాలన సాగుతోందని ఆరోపించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 ప్రకారం, ప్రతి మతానికి తమ మతపరమైన వ్యవహారాలను స్వతంత్రంగా నిర్వహించే హక్కు ఉందని గుర్తుచేశారు. మహాబోధి-మహావిహార్ ఆలయంపై పూర్తి బాధ్యత బౌద్ధులకు అప్పగించాల్సిన అవసరం ఉందని, బౌద్ధుల మనోభావాలను కాపాడాలని కోరారు. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారతదేశంలోని బౌద్ధ స్థలాలను పరిరక్షించి, అభివృద్ధికి సహాయపడాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారతదేశంలోని బౌద్ధ ఆరామాలను పరిరక్షించి వాటి అభివృద్ధి కృషి చేయాలని బిటి యాక్ట్ రద్దు చేసి, బౌద్ధ భక్తుల అభిప్రాయాలను గౌరవించాలని హరిబాబు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఫాదర్ మువ్వల ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ చర్చస్ కరుణానిధి, ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ సభ్యులు పాల్గొన్నారు.

# చింతలు తీర్చే అమ్మ.. చింతలూరు నూకాలమ్మ నేడు జాతర మహోత్సవం



- నెల రోజుల పాటు జరిగే తీర్ధ మహోత్సవం.
- చంటిపిల్లల బాలారిష్ట సంరక్షణి
- చింతలూరు నూకాంబికా అమ్మణి.
- తుళ్ళు బిళ్ల - వారపోతల స్వీకారిణి.
- భక్తజనుల పాలిట అమృత వర్షిణి.

ఆలమూరు మార్చి 28 మనం న్యూస్. చింతల తీర్చే అమ్మ, చింతలూరు నూకాలమ్మగా ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ప్రసిద్ధి చెందిన అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకంబికా అమ్మవారి జాతర మహోత్సవం శుక్రవారం 28న అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. అలాగే 29న తీర్థ మహోత్సవం, 30న ఉగాది ఉత్సవాలు ఈ ఆలయం వద్ద కన్నులపండువగా జరగనున్నాయి. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో పి. శ్రీకర్, డిఎస్పీ సుంకర మురళీ మోహన్ ల ఆధ్వర్యంలో పలు సమీక్ష సమావేశాలు నిర్వహించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. చంటి పిల్లలకు వచ్చే పొంగు, ఆటలమ్మ వంటి వ్యాధులు దరిచేరకుండా ఈ అమ్మవారు అనుగ్రహిస్తారని భక్తుల విశ్వాసం. అందుకనే ఈ అమ్మవారి దర్శనానికి చంటి పిల్లలతో తల్లిదండ్రులు అధిక సంఖ్యలో ఇక్కడకు తరలి వస్తారు. చంటి పిల్లలతో ఇంత అధిక సంఖ్యలో ఉత్సవాలకు రావడం గోదావరి జిల్లాలలోనే కాదు కోస్తా జిల్లాలలో ఎక్కడా మరో ఆలయం ఉండదనే చెప్పాలి. నెల రోజుల పాటు ఈ అమ్మవారి తీర్ధమహోత్సం జరుగుతుంది. అమ్మవారిని దర్శించుకుని కానుకలు మొక్కబడలు తీర్చుకోవడమే గాక వారపోత, తుళ్లిబిళ్ళ, కావిడి కోళ్లు, గండా దీపం వంటివి ఈ ఆలయంలో భక్తులు ప్రత్యేకంగా చేయడం ఎన్నో దశాబ్దాలుగా వస్తున్న ఆచారం.

### రెండున్నర శతాబ్దాల ఆలయ చరిత్ర

నూకాంబికా అమ్మవారి ఆలయానికి రెండున్నర శతాబ్దాల చరిత్ర ఉంది. అసలు విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ నిర్మానానికే వినూత్న చరిత్ర ఉంది. పూర్వ కాలంలో ఆలయ నిర్మాణాన్ని తన మనోవాంఛ ప్రకారం అంటే అమ్మవారి విగ్రహాన్ని అరటి నారా ఊయలతో ఊపిన తర్వాత తన మూల విగ్రహం ఎక్కడ స్థిరంగా పడుతుందో ఆ స్థలంలో విగ్రహ ప్రతిష్ట తో పాటు ఆలయ నిర్మాణం జరిపించాల్సిందిగా అమ్మవారు ఆజ్ఞాపించినట్లు చరిత్ర చెబుతుంది. ఆ ప్రకారం పిఠాపురం మహారాజు వారి ఆర్థిక సహాయంతో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు ఆలయ చరిత్రలో పేర్కొన్నారు. అలాగే ఈ అమ్మవారు చింతలూరు వంశపు వారి ఆడపడుచు గాను ఆ చింతలూరు ఇంటిపేరు ఆ గ్రామం పేరుగా రూపాంతరం చెందినట్లు కూడా తెలపబడుచున్నది. అందుకనే ప్రతి ఏటా వార్షిక జాతర మహోత్సవ సందర్భంగా పాల్గొన మాసం శుద్ధ విదియనాడు మధ్యాహ్నం శ్రీ అమ్మవారి బుట్ట గరగ ఎత్తు మహోత్సవం ప్రారంభమై 15 రోజులు పరిసర గ్రామాలలో సంచరించి పౌర్ణమి తిధి నాడు రాత్రి నుండి మోదుగు పూలతో అలంకరించి కొత్త పూల సంబరం, పాత పూల సంబరాలు రోజు విడిచి రోజు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలను తొలుత చింతలూరు పూర్ణచంద్ర ప్రభాకరరావు ఇంటి వద్ద మోదుగు పూల గరగ నివాళులు తీసుకొనుట అలాగే ప్రధాన జాతరనాటి రాత్రి ప్రథమ మొక్కుబడి చింతలూరు సత్యనారాయణ (కరణం) ఇంటిలో కొలవడం ఆచారంగా వస్తుంది.

### జాతర్లకే జాతర చింతలూరు నూకాలమ్మ జాతర

గ్రామదేవతలకు జాతర నిర్వహించడం మనకు తెలిసిందే. కానీ చింతలూరు నూకాలమ్మ జాతర అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతుంటారు. తెల్లవార్లూ శరీరం గగుర్పాటు కల్పించే రీతిలో వేలాదిమంది భక్తులు సమక్షంలో, బాణాసంచా కాల్పులు, కళ్లు చెదిరే విద్యుత్ అలంకరణ మధ్య కొనసాగే ఈ జాతరను చూడడానికి రెండు కళ్ళు చాలవంటే అతిశయోక్తి కాదు. అంత అంగ రంగ వైభవంగా జాతర జరుగుతుంది. ఆ మరునాడు తీర్థ మహోత్సవం కూడా మామూలుగా ఉండదు. పెద్ద ఎత్తున భక్తులు తీర్థ మహోత్సవంలో పాల్గొంటారు. ఇక ఉగాది ఉత్సవాలు ఇక్కడ చాలా ప్రత్యేకతను సంతరించుకుంటాయి. ఎందుకంటే ఆ రోజున అందరూ ఉగాది వేడుకలు తమ ఇంటి వద్ద జరుపుకుంటారు. కాని చింతలూరు పరిసర ప్రాంతాల ప్రజలంతా ఈ ఆలయం వద్దే ఉగాది సందడి చేసుకుంటారు. దూర ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపార రీత్యా స్థిరపడిన వారంతా సంక్రాంతికి వచ్చినా రాకపోయినా ఈ ఉగాదినాడు కచ్చితంగా వచ్చి బంధుమిత్రులు తో ఎంతో ఆనందంగా గడుపుతారు. అందుకనే ఈ ప్రాంతంలో ఉగాదికి అంత స్పెషల్ ఉంటుంది. ఆలమూరు మండలంతో పాటు మండపేట, కపిలేశ్వరపురం, రావులపాలెం, కడియం మండలాల ప్రజలు ఈ అమ్మవారిని ఆరాధ్య దైవంగా కొలుస్తూ వస్తున్నారు. ఇంటిల్లపాది ఈ అమ్మవారి దర్శనానికి తరలి వస్తారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం రావులపాలెం, రామచంద్రపురం ఆర్టీసీ డిపోల వారు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసారు. ఆర్టీసీ బస్సులు అంతగా లేని రోజుల్లో ప్రైవేటు సిటీ బస్సులను ప్రత్యేకంగా ఈ ప్రాంతాలకు తిప్పేవారు. ఆ సిటీ బస్సులు కూడా లేని రోజుల్లో ఎడ్లబళ్లు, గుర్రం బండ్లు, రిక్షాలు, సైకిళ్లపై చింతలూరు అమ్మవారి ఆలయానికి తరలివచ్చేవారు. అలా వచ్చి ఇలా వెళ్లిపోకుండా ఇక్కడే వంట వార్పులతో రెండు మూడు రోజులు ఉండి వెళ్లేవారు. చివరిగా ఈ అమ్మవారి మహత్యం ఏమిటంటే ఉత్సవాలు సందర్భంగా ఆలయానికి వచ్చే ఆదాయంలో చాలామంది కక్కుర్తి పడుతుంటారు. ఎన్నో దశాబ్దాల నుంచి చేతివాటం ప్రదర్శించే వారంతా గుడి చుట్టూనే తిరుగుతారు తప్ప ఎక్కడ ఎదుగూబొదుగు ఉండదు. ఇది అమ్మవారి శాపంగా పేర్కొంటారు. ఈ అమ్మవారి ఆలయ ఆదాయానికి గండి కొట్టే వారు ఎవరూ ఆర్థికంగానూ.. కుటుంబం పరంగానూ బాగుపడిన దాఖలు లేవని స్థానికులు చెబుతారు. ఎవరో చెప్పడం కాదు అక్కడ అదే జరుగుతుందనడానికి నిదర్శనం ఎన్నో సంవత్సరాల నుంచి అమ్మవారికి వచ్చే ఆదాయాన్ని కాస్తాకూస్తో తిన్నవారు ఏళ్ల తరబడి ఆ ఆలయం వద్ద సంచరించడం మినహా తనకంటూ ఓ స్థాయి పొందలేకపోతున్నారు. ఇటువంటి అమ్మవారి శాపం అధికారులకు, ఉద్యోగులకు కూడా తగిలింది. కాని అమ్మవారు మాత్రం దినదినాభివృద్ధి చెందుతూ కోట్లాది రూపాయలతో ఆలయ అభివృద్ధి చెందడమే గాక లక్షాధిమంది భక్తుల ఆదరణ పొందగలుగుతున్నారు.

## కూటమి ప్రభుత్వం గెలుపు తో మొక్కును తీర్చుకున్న బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్య దర్శి బాబ్జి వెలేరుపాడు.



మార్చి 28(మనం న్యూస్)మండలం లో ఉన్న రుద్రం కోట గ్రామములో, వెలేరుపాడు బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్య దర్శి సారె. బాబ్జి 2024, లో కూటమి ప్రభుత్వం గెలవాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి లోకి రావాలి అంటే కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావాలని కోరుతూ ఎలక్షన్ టైం లో, అందరకి ఆరాధ్య దైవమైన ద్వారాకా తిరుమల లో కొలువై ఉన్న శ్రీ ఏడుకొండల స్వామివారిని కోరుచు మొక్కటం జరిగినది.కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో గెలిచినతరుణం లో స్వామి వారి కొండకు వొచ్చి తలనీలాలు ఇస్తాను అని ఆ రోజు స్వామి వారిని కోరగా వారి అనుగ్రం తో ప్రజలు అత్యధిక భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించటం జరిగినది. గెలుపొందిన కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడినది.ఇందుకు ద్వారాకా తిరుమలలో కొలువై ఉన్న ఏడుకొండల స్వామి వారి సన్నిధిలో తల నీ లాలు సమర్పించటము జరిగినది.

## చైర్మన్ చలసానికి ధన్యవాదాలు తెలిపిన సొసైటీ అధ్యక్షులు



హనుమాన్ జంక్షన్ : మార్చి 28 మనం న్యూస్ కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులు సుభిక్షంగా ఉన్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు, కృష్ణా మిల్క్ యూనియన్ రైతులకు 2024- 2025 సంవత్సరానికి 3 వ విడత 18 కోట్లు రూపాయలు బోనస్ ప్రకటించిన సందర్భంగా శుక్రవారం సాయంత్రం హనుమాన్ జంక్షన్ క్లస్టర్ లోని సొసైటీ అధ్యక్షులు సమావేశమై చైర్మన్ చలసాని ఆంజనేయులుకు అభినందనలు తెలిపారు, మూడవ విడత 18 కోట్లు బోనస్ ప్రకటించటం మామూలు విషయం కాదని ఆరుగొలను సొసైటీ అధ్యక్షులు వీరం రాంబాబు అన్నారు, బుడమేరు వరదలకు విజయా డైరీ పరిస్థితి అస్తవ్యస్తమైనప్పటికి పాడి రైతులకోసం చైర్మన్ చలసాని అహర్నిశలు కృషి చేశారని ప్రశ%శీ%శించారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి సొసైటీ అధ్యక్షులు కసుకుర్తి నిరంజనరావు, పల్లెర్లమూడి సొసైటీ అధ్యక్షులు పిన్నమనేని లక్ష్మీ ప్రసాద్, బాపులపాడు సొసైటీ అధ్యక్షులు కొల్లి వెంకట్రావు, ఆర్ ఎస్. పురం సొసైటీ అధ్యక్షులు ఎనికెపల్లి వెంకట నారాయణ, మీర్జాపురం సొసైటీ అధ్యక్షులు పామర్తి సత్యన్నారాయణ, కోడూరుపాడు సొసైటీ అధ్యక్షులు కళ్ళే వెంకటేశ్వరరావు చైర్మన్ చలసానికి అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు,

## కాపు కార్పొరేషన్ లోన్స్ "కేటాయింపులో ఏకపక్షపాతం వద్దు

### త్సవటపల్లి నాగభూషణం



కాత్రేనికోన మార్చి 28, మనం న్యూస్ కాపు కార్పొరేషన్ లోన్స్ కేటాయింపులో ఏకపక్షపాతం వద్దని కూటమి భాగ స్వామ్య పార్టీ లకు కూడా సముచిత మైన ప్రాధాన్యత కల్పించాలని కాపు రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు చెయ్యేరు కు చెందిన త్సవటపల్లి నాగ భూషణం స్టానిక శాసన సభ్యులకు విజ్ఞప్తి చేసారు. కాపు కార్పొరేషన్ లోన్స్ విషయం లో గ్రామాలలో నెలకొంటున్న పరిస్థితి పట్ల అయన ఆందోళన వ్యక్తం చేసారు ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి విడత విడుదల చేసిన కాపు కార్పొరేషన్ లోన్స్ కేటాయింపు విషయం పూర్తి ఏకపక్షంగా ఉన్నదని . 2014 ఎలక్షన్లో పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు 99 శాతం కాపులు ఎన్డీఏ కి మద్దతు తెలపడం జరిగిందని నాగ భూషణం తెలిపారు . కానీ పార్టీ ఏర్పడిన తర్వాత అప్పుడు ఇచ్చిన కాపు కార్పొరేషన్ లోన్స్ ఏకపక్షంగా టిడిపి వాళ్లకే కట్టబెట్టి జనసేనలకు మొండి చేయి చూపడం జరిగిందని, మరలా అదే విధంగా ప్రస్తుతం విడుదల చేసిన కాపు కార్పొరేషన్ లోన్స్ కూడా అదే వైఖరిలో కొనసాగడం జరుగుతుందని అయన అన్నారు . అందుకు ఉదాహరణ గా ప్రస్తుతం విడుదల చేసిన కాపు కార్పొరేషన్ లోన్స్ యొక్క నిష్పత్తి మెజారిటీ కాపులు జనసేన పార్టీ ఉన్నప్పటికీ వచ్చిన కాపు కార్పొరేషన్ లోన్స్ 80 శాతం టిడిపి పార్టీకి, కేవలం 20 శాతం జనసేన పార్టీకి, కేటాయించడం జరిగిందని అయన అన్నారు.పార్టీలతో సంబంధం లేకుండా స్థానిక శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) పెద్దన్న పాత్ర పోషించి, గ్రామస్థాయి మండల స్థాయి ఉన్న కాపు నాయకులను పిలిచి ఎవ్వరైతె ఎలిజిబులో దానికి సంబంధించిన స్థాయి తగ్గట్టుగా ఈ లోన్స్ గనక కేటాయించి ఉండు ఉంటే చాలా సంతోషదాయంగా ఉండును. కానీ ప్రస్తుతం ఇచ్చిన ఈ విధానం వల్ల మాలో మాకు కులం లో గొడవలు మనస్పర్ధలు దారి తీసేల ఉన్నాయి కాబట్టి దయవుంచి శాసన సభ్యులు వారు ఈ పర్సంటేజ్ విదానం కాకుండా మండల స్థాయి గ్రామస్థాయి ఎన్డీఏ లీడర్ను పిలిచి మండలం కు ఎన్ని వచ్చాయి అందరూ కూడా కూర్చొని సెట్ చేసుకోండి అని కార్యక్రమం చేస్తే ఇది చాలా బాగుంటుందని తెలుపుకుంటున్నాం. అన్నారు ఈ పర్సంటేజ్ విధానమే కరెక్ట్ అయితే టిడిపిలో ఉంటేనే కాపు కార్పొరేషన్ లోన్స్ వస్తాయని మరి ఇతర భాగస్వామి పార్టీలో ఉంటే లోన్లు రావని చెప్పినట్టు ప్రతి ఒక్క కార్యకర్తకు భావన కలిగే లా ఉంది. గనుక పరిస్థితి ని అర్థం చేసుకుని పరిష్కరించాలని అయన కోరారు, ముమ్మిడివరం నియోజకవర్గం కాపు కార్పొరేషన్ లోన్లు ఇచ్చినడి మొత్తం 3 కోట్ల 3లక్షలు కాగా టిడిపికి 2కోట్ల 42 లక్షలు కేటాయించగా జనసేనకి కేవలం 61 లక్ష కేటాయించడం జరిగింది ఈ నిష్పత్తి జనసేనకి 20 శాతం కాగా టిడిపికి 80శాతం కేటాయించడం జరిగింది. మాకు కూడా లోన్ 40శాతం కేటాయించి ఉంటే.. బాగుండదని అయన ఆవేదన వ్యక్తం చేశారు.

## మళ్లీ వాయిదా పడ్డ ఎలమంచిలి ఎంపీపీ ఎన్నిక

పాలకొల్లు, మార్చి 28, మనం ప్రతినిధి:ఎలమంచిలి మండలం ఎంపీపీ ఎన్నిక మళ్లీ వాయిదా పడింది. శుక్రవారం ఎన్నిక ప్రక్రియ ప్రారంభించినప్పటి నుంచి నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ మండలంలో 16 ఎంపీటీసీలు ఉండగా అందులో వైసిపికి 12 ఉన్నాయి. తెలుగుదేశం, వైసీపీ నాయకులు అధికారుల తో వివాదం జరగడం తో అక్కడ హైడ్రామా చోటుచేసుకుంది. ఎన్నికల అధికారి కి అస్వస్థతకు గురికావడంతో ఎన్నికలు వాయిదా వేయాలని ఆదేశించారు. ఎంతో మళ్ళీ ఎన్నికలు వాయిదా పడ్డాయి. పోలీసులు కూడా 144 సెక్షన్ విధించారు. తీవ్ర ఉత్కంఠభరితంగా మారిన ఎలమంచిలి ఎంపీపీ పీఠం ఎవరికి దక్కుతుందనేది వేచి చుడాల్సిందే మరి.

## అభివృద్ధి పనులు పరిశీలించి న శాసన సభ్యులు ఆనందరావు



అమలాపురం మార్చి 28 మనం ప్రతినిధి . అమలాపురం లో జర్తుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక శాసన సభ్యులు ఆనంద రావు శుక్రవారం పరిశీలన చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నల్లవంతెన బైపాస్ రోడ్డు నందు వున్నా స్మశాన వాటిక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అవి పూర్తి చేసి త్వరలోనే అక్కడ ప్రజలకు అందుబాటులోకి రావడం జరుగుతుందని అన్నారు. అలాగే స్మశాన వాటిక పక్కన వున్న ఖాళీ స్థలంలో భవనం నిర్మించి పట్టణంలో అద్దె ఇంటిలో నివసిస్తున్న నివాసితులకు మరియు వాళ్ళ తాలూకా ఎవరైనా కాలం చేస్తే ఇంటి యజమాని శవమును ఇంటికి తీసుకురాకూడదు అని ఆంక్షలు పెడుతున్నందున వారికీ నిలువనీడలేకున్నాడ అవుతుంది అటువంటి ఇబ్బందులు రాకుండా నూతనంగా నిర్మించు భవనమును పురపాలక సంఘం అద్వర్యంలో వారు దహన సంస్కరాలు చేసుకునే విధంగా అక్కడ ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా చెప్పియున్నారు. కార్యక్రమం లో మెట్ల రమణ బాబు తదితరులు ఉన్నారు

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మార్చి 28 మనం న్యూస్ పట్టణంలోని బాలుర్ హై స్కూల్ ఉపాధ్యాయులు షేక్ మౌలాలి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. జగ్గయ్యపేట పట్టణంలోని తొర్రకుంటపాలెంలో నివాసం ఉంటున్న పట్టణంలోని బాలుర హైస్కూల్ లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న షేక్ మౌలాలి గృహప్రవేశం సందర్భంగా విచ్చేసిన సామినేని ఉదయభాను వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## కోల్డ్ స్టోరేజీలో అగ్ని ప్రమాదంలో నష్టపోయినమిర్చి రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలి

### బా దిత మిర్చి రైతులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు సమావేశం







జగ్గయ్యపేట మార్చి 28 మనం న్యూస్కోల్డ్ స్టోరేజీలో జరిగిన అగ్ని ప్రమాదంలో మిర్చి కాలిపై నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని దీనిపై సమగ్ర నివేదికను తక్షణం సమర్పించాలని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు.గత మూడు రోజులు క్రితం జగ్గయ్యపేట పట్టణం లో గల తొర్రగుంటపాలెం నుండి తిరుమలగిరి రోడ్డులో ఉన్న తిరుమల కోల్డ్ స్టోరేజ్ జరిగిన అగ్నిప్రమాదంలో వత్సవాయి మండలం భీమవరం గ్రామంలో నష్టపోయిన మిర్చి రైతులతో కలిసి సమావేశమై మిర్చి రైతులకు నష్టపరిహారం అదే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటాం అని, రైతులు ఎవరు అధైర్యపరవద్దు ధైర్యంగా ఉండాలని నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావుమాట్లాడుతూమార్కెటింగ్ శాఖ పర్యవేక్షణ పూర్తిగా శూన్యంగా ఉందని ఆరోపించారు. ఈ అగ్నిప్రమాదంలో వందలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోయా రన్నారు. ఈ ఘటనకు ఎవరు బాధ్యత వహిస్తా రన్నారు. కోల్డ్ స్టోరేజీ యాజమాన్యమా..రాష్ట్ర ప్రభుత్వమా? అని ప్రశ్నించారు. యాజ మాన్యం ఇన్సూరెన్స్ రెన్యూవల్ చేయకపోవ డంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలన్నారు. బాధిత రైతులకు మిర్చికి బస్తాకు ఎంత నష్టపరిహారం ఇస్తారనే అంశాన్ని ప్రభుత్వం వెంటనే తేల్చాలని కోరారు. బాధిత రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం న్యాయం జరిగే వరకు వారి తరఫున వైఎస్సార్ సీపీ పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కోల్డ్ స్టోరేజ్ నిల్వ చేసిన మిర్చి బస్తాలలో వత్సవాయి మండలం, భీమవరం గ్రామానికి చెందిన రైతుల మిర్చినే 50శాతం ఉందని బాధిత రైతులు చెబుతున్నారు. ఈ సందర్భంగా పలువురు మిర్చి రైతులు మాట్లాడుతూమిర్చికి సరైన మద్దతు ధర లేకపోవడంతో భవిష్యత్లో ధర ఏమైనా పెరుగుతుందనే ఆశతో నిల్వ చేసుకున్నామని, తీరా అగ్నిప్రమాదం కారణంగా తీవ్రంగా నష్టపో యామంటూ బాధిత రైతులు ఆవేదన వ్యక్తంచేస్తు న్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకర్ రావు, జిల్లా కార్యదర్శి రూపుల నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు %ఉ%మాజీ సొసైటీ అధ్యక్షులు కనగల రమేష్, గ్రామ సీనియర్ నాయకుడు రంగా రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగులు హుస్సేను గంగిపోగు రమేష్, కారుపాటి ఏసుబాబు, చింతకుంట్ల బ్రహ్మారెడ్డి, అంగడాల హుస్సేన్, కోఆప్షన్ సభ్యులు హుస్సేన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ బాజీ, బాధిత మిర్చి రైతులు, రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో 5300 కోట్లు కేటాయింపు.

- మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తారు విందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.
- ముస్లిం సంప్రదాయ టోపీ, పవిత్ర లాల్చీ ని ధరించి ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేసిన మంత్రి రామానాయుడు ...
- రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు.
- ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ ఇఫ్తారు విందు ఇచ్చిన మంత్రి రామానాయుడు





పాలకొల్లు, మార్చి 28,మనం ప్రతి నిధి :పాలకొల్లులో శు క్రవారం పెద్ద మసీదులో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదర, సోదరీమణులకు మంత్రి రామానాయుడు ఇఫ్తారు విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముస్లిం సంప్రదాయ టోపీ, పవిత్ర లాల్చీని ధరించి ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేసారు.పేరుపేరున చిరునవ్వుతో పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ విందును మంత్రి రామానాయుడు స్వీకరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పవిత్ర రంజాన్ మాసంలోనే పేదల నిర్మూలన కోసం నాలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారని, ముస్లిం మైనార్టీలకు శుభపరిణామం అన్నారు.చంద్రబాబు ముస్లింల సంక్షేమానికి,అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర బడ్జెట్లో రూ 5300 కోట్లు కేటాయించారని తెలిపారు.గత జగన్ ప్రభుత్వం కేటాయించిన దానికంటే రూ 1300 కోట్లు అధికం అని,ముస్లిం మైనార్టీ సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.వైసీపీ ప్రభుత్వం జీవో 43 ని తెచ్చి వక్ఫ్ బోర్డుని వివాదాస్పదం చేయగా కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని,వక్ఫ్ ఆస్తులను కూటమి ప్రభుత్వం రక్షించే చర్యలు చేపట్టిందన్నారు. ఆనాడు ఎన్టీ రామారావు ఉమ్మడి రాష్ట్రంలో ముస్లింలకు మొదటిసారి ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయగాచంద్రబాబు ఉర్దూను రెండో భాషను చేశారని అన్నారు. ముస్లింలకు కర్నూల్లో ఉర్దూ యూనివర్సిటీ,కడపలో హజ్ హౌస్ నిర్మాణాలు చేసింది టిడిపి ప్రభుత్వంలోనే నని గుర్తు చేశారు.గత టిడిపి 2014- 19 లో రూ 163 కోట్లతో 302,72 మైనార్టీ వర్గానికి చెందిన వధువులకు దుల్హనా సాయం అందించడం జరిగిందన్నారు.చంద్రబాబు నాడు పేద ముస్లింల కోసం రంజాన్ తోఫా ఉచితంగా అందజేయగా గత వైసిపి ప్రభుత్వం ఎగ్గొట్టిందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇఫ్తార్ కోసం రూ 1.50 కోట్లు నిధులను మంజూరు చేసి, రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించిందని తెలిపారు. అందరికీ ప్రార్థనలు సఫలం కావాలి,అల్లా దీవెనలతో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మంత్రి రామానాయుడు ఆకాంక్షించారు. ప్రతి ఒక్క ముస్లిం భక్తి, శ్రద్ధలతో రంజాన్ ఉపవాస ప్రార్థనలో పాల్గొనటం నిరుపేదలకు దానధర్మాలను అవలంబించడం పవిత్ర రంజాన్ మాసం ప్రతీక అని అన్నారు.ముస్లింలకు అత్యంత పవిత్రమైనది రంజాన్ మాసం అని, కఠినమైన ఉపవాస దీక్షతో చేసుకోవడంతో పాటు, పేదలకు అండగా దానధర్మాలను చేయడం రంజాన్ మాసం విశిష్టత అన్నారు.పాలకొల్లు షాధిఖానా రూ 2 కోట్లు మంజూరు చేసి అధునాతన మౌలిక సదుపాయాలతో నిర్మించి ముస్లింలకు వాడు వాడుకలోకి తెస్తామని అన్నారు.టిడ్కో మిగిలిన ఇండ్లను పూర్తి చేసి జూన్ మాసంలోగా అందజేస్తామని,టిడ్కో గృహసముదాయంలో మసీదు,చర్చి నిర్మాణం చేస్తామని అన్నారు.పెద్ద మసీదులో రెండు గదులు ఏర్పాటు, ఒకటో వార్డులో కమ్యూనిటీ భవనాన్ని, కబేలా ఏర్పాటు,తదితర కార్యక్రమాలు ఏర్పాటుచేసి ముస్లిం సంక్షేమానికి అభివృద్ధికి మరింత కృషి చేస్తానని మంత్రి రామానాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్,ముస్లిం నాయకులు షేక్ మహమ్మద్ జానీ,షేక్ సిలార్,షాబ్జి, నాయకులు గండేటి వెంకటేశ్వర రావు, పెచ్చేట్టి బాబు,ఉన్నమట్ల కబర్ధి,బోణం చినబాబు,కోడి విజయభాస్కర్,జక్కంశెట్టి కుమార్,కర్నేని గౌరునాయుడు,మామిడిశెట్టి పెద్దిరాజు,పెనుమత్స రామభద్రరాజు,గొట్టుముక్కల సూర్యనారాయణరాజు,కడలి గోపాలరావు,పాలవలస తులసీరావు,ధనాని సూర్య ప్రకాష్,బందెల భాస్కరరావు, పాముల రజినీకుమార్, బోనం నాని,బొప్పన హరికిషోర్, పీతల శ్రీనివాసు, టిడిపి, బిజెపి,జనసేన నాయకులు, ముస్లిం మతపెద్దలు, నాయకులు,ముస్లిం సోదర, సోదరీమణులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట ను టూరిజం హబ్ గా తీర్చిదిద్దుదాం

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట మార్చి 28 మనం న్యూస్జగ్గయ్యపేట నియోజకవర్గం టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. శుక్రవారం ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు తో కలిసి జగ్గయ్యపేటలోని ధనం బోర్డు ,ఉర చెరువు మరియు ముక్యాల ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ జగ్గయ్యపేట ముక్యాల మరియు ఊర చెరువు ప్రాంతాల్లో బోటింగ్ ఏర్పాటు చేయడము మరియు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో(2014- 19) ముక్యాలలో టూరిజం యాత్రికుల కొరకు గెస్ట్ హౌస్ ఒకటి నిర్మాణం చేయడం జరిగిందని దానిని మరల ఈ ప్రభుత్వంలో వాడుకలోకి తీసుకొచ్చే విధంగా చేయడం మరియు బోటింగ్ ఏర్పాటు చేసే విధంగా చేస్తామని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పెనుమత్స వర్మ, ఉమ్మర్,రవి, నాగేశ్వరరావు మరియు డివిజనల్ మేనేజర్ పి కృష్ణ కుమార్, ఆర్డి ప్రసన్నలక్ష్మి, డిటిఓ శిల్ప, ఆర్ శ్రీధర్ ,మణి తదితరులు పాల్గొన్నారు.

### కర్ణాటక - బెంగుళూరు వారు నిర్వహించిన చింతన ఒలింపియాడ్ లో పాలకొల్లు మాంటిసోరి విద్యార్థులకు రాష్ట్రస్థాయి బహుమతులు







పాలకొల్లు, మార్చి 28,మనం ప్రతి నిధి : లజపతిరాయ పేటలోని పాలకొల్లు మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు గత నెలలో నిర్వహించినటువంటి చింతన నేషనల్ ఒలంపియాడ్ లో మాథమాటిక్స్, సైన్సు మరియు ఇంగ్లీష్ విభాగాల్లో విద్యార్థులు రాష్ట్రస్థాయి లొ ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ పి ఎస్ ప్రకాష్ తెలియజేశారు. విద్యార్థులకు రెగ్యులర్ సిలబస్ తో పాటు ఐఐటి ఫౌండేషన్, ఈ- లెర్నింగ్, ఒలంపియాడ్స్ కోచింగ్ వంటి వివిధ అంశాల పట్ల శ్రద్ధ తీసుకుని ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా ప్రతి సంవత్సరం తమ స్కూల్ విద్యార్థులు క్రమం తప్పకుండా రాష్ట్ర స్థాయి బహుమతులు అందుకుంటున్నారని స్కూల్ అకడమిక్ డైరెక్టర్ కెవి కృష్ణ వర్మ అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చింతన ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు అందించినటువంటి, మెరిట్ సర్టిఫికెట్లను, మెడల్స్ మరియు మెమెంటో లను ఈ సందర్భంగా వారు బహూకరించారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

### శ్రీరాం సక్కుబాయమ్మకు నివాళులు అర్పించిన ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు





జగ్గయ్యపేట మార్చి 28 మనం న్యూస్ జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ మాతృమూర్తి శ్రీరాం సక్కుబాయమ్మ సంవత్సరిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ఏపీఐఐసీ చైర్మన్ మాజీ శాసనసభ్యులు మంతెన రామరాజు శ్రీరాం సక్కుబాయమ్మ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించారు. శుక్రవారం ఎమ్మెల్యే రాజగోపాల్ నివాసానికి విచ్చేసిన ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు సక్కుబాయమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, వారి సోదరులు మాజీ సర్పంచ్ శ్రీ రామ్ జయరాముడు, శ్రీరామ్ సాయి ప్రసాద్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అప్పాజీ కుటుంబ సభ్యులు కు పరామర్శ

అమలాపురం మార్చి 26 మనం ప్రతినిధి అమలాపురం మండలం ఇందుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు చొల్లంగి అప్పాజీ మాతృమూర్తి యోగిని మృతి పట్ల అమలాపురం ఓంశాంతి ఆశ్రమ సభ్యులు. శ్రీదేవి అక్కయ్య, స్వరూపదేవి అక్కయ్య, శ్రీనివాస్ అన్నయ్య లు బృందం శుక్రవారం అప్పాజీ. సోమేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులను. గ్రామ సర్పంచి శివాలనీ అప్పాజీని పరామర్శించారు. యోగిని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఓం శాంతి కుటుంబ సభ్యులు సంతాం వ్యక్తం చేశారు

## ఫాగింగ్ మిషెన్లు కు మోక్షం



తాళ్లపూడి, 28 మార్చి (మనం న్యూస్ )తాళ్లపూడి మండలం లోని పలు పంచాయతీలకు చెందిన ఫాగింగ్ మిషెన్లు కు మోక్షం కలిగింది. సాంకేతిక లోపం తో పక్కనే ఉంటున్న ఈ మిషెన్లు కోసం గుంటూరు నుంచి వ్యక్తులను రప్పించి శుక్రవారం బాగు చేయించారు. ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశం లో ఎమ్మెల్యే ఎదుట కొంతమంది ప్రజా ప్రతినిధులు దోమల నివారణకు మార్గం లేదని, ఫాగింగ్ మేషిన్లు మూల పడ్డాయని ఆరోపించారు. ఈ మేరకు ఎంపీడీఓ ఆదేశాలతో ఈ.ఓ.పి.ఆర్.డి వీరన్న ఫాగింగ్ మెషీన్లపై దృష్టి సారించారు. గ్రామాల్లో వీటిని వినియోగిస్తామని తెలిపారు. తాళ్లపూడి పంచాయతీ వద్ద వీటిని బాగు చేశారు.

## శిక్షణ పూర్తి చేసుకున యువతకు సర్టిఫికెట్లు అందజేత



యు. కొత్తపల్లి మార్చి 28 (మనం న్యూస్) కాకినాడ సెజ్ ప్రాంతంలో ఉన్న నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న 100 మంది యువతీ, యువకులకు సర్టిఫికెట్లను శు క్రవారం అందజేశారు అరబిందో ఫార్మా ఫౌండేషన్ డైరెక్టర్స్, కె.నిత్యానంద రెడ్డి,పి. శరత్ చంద్రారెడ్డి ఆదేశాల మేరకు శిక్షణ పూర్తి చేసుకున్న యువతీ మూలపేటలో ఉన్న అరబిందో ఫార్మా కార్యాలయంలో కాకినాడకు చెందిన సైకాలజిస్ట్, కెరీర్ కౌన్సిలింగ్ నిపుణులు డాక్టర్ దామెర విజయలక్ష్మి, సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందని అరబిందో ఫౌండేషన్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతగా ఉన్నప్పుడే ఎంత ఎక్కువ మన మేదస్సును ఉపయోగించగలిగితే ఏదైనా సాధించగలమన్నారు గ్రామీణ ప్రాంతాల యువతకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ నిపుణులైన ఫ్యాకల్టీ తో యువతకు బేసిక్ కంప్యూటర్ ప్రోగ్రాం ఎమ్మెస్ ఆఫీస్, ఎక్సెల్, వర్డ్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వంటి ప్రోగ్రాలు కోచింగ్ అందించి ఉన్నత శిఖరాలను అవరోధించే విధంగా తీర్చిదిద్దడం ద్వారా ఉన్నత స్థానంలో ఉంటారని అన్నారు అలాగే మహిళలకు నైపుణ్య అభివృద్ధి కేంద్రం ద్వారా కుట్టుపని, చీరల పెయింటింగ్, డిజైనర్ బ్లౌజులు కుట్టడం మొదలైన శిక్షణ నిచ్చి వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా సమాజంలో స్వతంత్రులుగా ఎదగడానికి, సొంత వ్యాపారాన్ని ప్రారంభించడానికి అరబిందో ఫార్మా ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత యువత నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి సౌకర్యాలు లేని గ్రామల లో అన్ని సౌకర్యాలు కల్పించి నిపుణులైన శిక్షకులతో నాణ్యమైన శిక్షనను అందించి ఆత్మవిశ్వాసాన్ని నింపిన అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఈ సందర్భంగా మహిళలు,యువకులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు

# పోలవరం ప్రాజెక్టును మొదటిసారి రాజశేఖరరెడ్డి , రెండోసారి జగన్ విధ్వంసానికి గురి చేశారు.




- **రూ 829 కోట్లు నేరుగా నిర్వాసితుల అకౌంట్లో జమ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది.**
- **గత ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడ్డామని, సాయం అందించ లేకపోయారని గగ్గోలు పెట్టిన నిర్వాసితులు.**
- **రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ...**

పాలకొల్లు, మార్చి 28,మనం ప్రతి నిధి :పోలవరం ప్రాజెక్టును ఆనాడు మధుకాన్ కాంట్రాక్టర్లు రద్దుచేసి రాజశేఖర్ రెడ్డి మొదటి విధ్వంసంచేశారని, 2019 లో రివర్సు టెండరింగు పేరు చెప్పి 17 నెలలు ఏజెన్సీ లేకుండా రెండవ విధ్వంసం జగన్ చేశాడని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలవరం ప్రాజెక్టు గురించి జగన్ విధ్వంస ముఠా పదేపదే చెబుతున్న అబద్ధాలు, అసత్యాల తీవ్ర స్థాయిలో మంత్రి రామానాయుడు కౌంటరు ఇచ్చారు.చంద్రబాబు ప్రభుత్వం 2014-19 నందు పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించి 72 శాతం పనులు పూర్తి చేసిందన్నారు 2019 లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినట్లయితే 2020 నాటికి పోలవరం పూర్తిచేసి కరువురహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే వాళ్ళమని అన్నారు. గత ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడ్డామని, సాయం అందించలేక పోయారని నిర్వాసితులు గగ్గోలు పెట్టారని,రూ 829 కోట్లు నేరుగా నిర్వాసితుల అకౌంట్లో జమ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది అన్నారు. 2020 జగన్ విధ్వంసంతో రూ 440 కోట్ల డయాఫ్రమ్ వాల్ ధ్వంసం అయింది అన్నారు. జగన్ విధ్వంస ముఠా, చంద్రబాబు, పోలవరం గురించి మాట్లాడుతుంటే రావణాసురుడు రాముడు గురించి,రాక్షసులు యజ్ఞాలు యాగాలు గురించి మాట్లాడుతున్నట్టు ఉందని అన్నారు.భాక్రానంగల్, నాగార్జునసాగర్, శ్రీశైలం ఇలా అన్ని ప్రాజెక్టులకు డయాఫ్రమ్ వాల్ ఉంటుందని అంటే ఏ ప్రాజెక్టుకు డయాఫ్రమ్ వాల్ ఉంటుందో తెలియని వ్యక్తి పోలవరం గురించి మాట్లాడమా అని అన్నారు. పోలవరం నాకు అర్థం కాలేదు, అందుచేత ఎవరికీ అర్థం కాదు పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేము అన్న ఇరిగేషన్ శాఖ మాజీ మంత్రికి పోలవరం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు.తెలియక పోవడం తప్పు కాదని,తెలుసుకుని మాట్లాడ లేకపోవడం బాధ్యతారాహిత్యమని మంత్రి అన్నారు.2020 ఆగస్టు వరదలకు డయాఫ్రమ్ వాల్ పోతే, 2021 జూన్, డిసెంబరు 2022 జూన్ అంటూ అంటే డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో తెలియకుండా గత ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారని అన్నారు. పోలవరం చరిత్రలో ఫేజ్-1, ఫేజ్-2 అంటూ 41.15 మరియు 45.72 మీటర్లకు తీసుకువచ్చింది జగన్ అని అన్నారు.పోలవరం కుడి, ఎడమ కాలువల నీటి సామర్థ్యం 17,500 క్యూసెక్కుల నుండి 9 వేలుకు, 6 వేలుకు తగ్గించి ఉత్తరాంధ్రకు,రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్ అని అన్నారు.గత ప్రభుత్వం వల్ల పోలవరానికి రూ 50 వేల కోట్లు నష్టం వాటిల్లిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరాన్ని పట్టాలెక్కించారని తెలిపారు.కేంద్రంలో ప్రధాని, ఆర్థిక మంత్రి,కేంద్ర జలవనరుల శాఖ మంత్రి చంద్రబాబు కలిసి తొమ్మిది నెలల కాలంలోనే రూ 12 వేల 157 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించారని, ఇప్పుడు అడ్వాన్స్‌గా 5052 కోట్ల రూపాయల నిధులు పోలవరం కోసం మంజూరు చేయించారని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల రూ 440 కోట్లు రూపాయలు డయా ఫ్రమ్ వాల్ కు నష్టం వాటిల్లిందని,వందల కోట్ల రూపాయలు గైడ్ బండకు కూడా నష్టపరిచిందని తెలిపారు.రూ 829 కోట్లు నిర్వాసితులు ఖాతాలో చంద్రబాబు జమ చేశారని అన్నారు.రూ 990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఎగువ కాపర్ డ్యామ్ బలోపేతానికి బట్రస్ డ్యామ్ పనులు జరుగుతున్నాయని అన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు దశలవారీగా లక్ష్యాలను నిర్దేశించామని తెలిపారు.డయాఫ్రమ్ నిర్మాణాన్ని 2025 డిసెంబరు నాటికి పూర్తిచేయాలని,రైట్ మెయిన్ కెనాల్ కనెక్టివిటీ లను జులై 2026 నాటికి పూర్తిచేయాలని సూచించామని తెలిపారు. ఈ సి ఆర్ ఎఫ్ -గ్యాప్ 1 పనులను 2026 మార్చి లోగా పూర్తి చేయాలని, ఈ సి ఆర్ ఎఫ్ -గ్యాప్ 2 పనులను 2027 డిసెంబరు నాటికి లక్ష్యం నిర్దేశించినప్పటికీ గోదావరి పుష్కరాల కంటే ముందుగానే 2027 ఏప్రిల్ నాటికి పూర్తిచేసి, జాతికి అంకితం చేసేలా అధికారులు, కాంట్రాక్టర్లు పనిచేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు తగు ఆదేశాలు జారీచేశారని అన్నారు. పోలవరం నిర్మాణం పనులు వేగవంతంగా జరుగు తున్నాయని ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబాబు మూడు సార్లు పర్యటించారని అన్నారు.జగన్ విధ్వంస ముఠా సైంధవుల్లా పోలవరం పురోగతికి అడ్డుపడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తేనే ప్రజలు బుద్ధి చెప్పారని, భవిష్యత్తులో కూడా ఇదే రీతిలో బుద్ధి చెబుతారని అన్నారు.ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులను నూటికినూరుశాతం ఆదుకుంటామని మంత్రి రామానాయుడు మరోసారి స్పష్టం చేశారు.

## వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్త తీసుకోవాలి



తాళ్లపూడి, 28 మార్చి (మనం న్యూస్ )వేసవి ఉష్ణోగ్రతలు విపరీతంగా ఉన్నందున ప్రజలు వడదెబ్బల బారిన పడకుండా ఎప్పటి కప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ జీవనం సాగించాలని డిప్యూటీ డి.ఎం.అండ్ ఎచ్.ఓ జె. సంధ్య పేర్కొన్నారు. ఆమె శుక్రవారం తాళ్లపూడి పి.ఎచ్.సి కి విచ్చేసారు. ప్రవేట్ ఆస్పత్రుల సాధారణ పరిశీలన, అనంతరం తాళ్లపూడి పి.ఎచ్.సి. లో హాజరై మాట్లాడారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు, బాలింతలు, ఎండ సమయం లో 11 గంటల నుండి 3 గంటల వరకు బయటకు రావద్దని, మాంసాహరాలు బదులు మితాహారం తీసుకోవాలని, గ్రామ సచివాలయాల్లో, స్థానిక పి.ఎచ్.సి ల్లో వైద్య సలహాలు తీసుకోవాలని, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు తీసుకోవచ్చని తెలిపారు. డా. హారిక గుప్తా వున్నారు.

## రాష్ట్రంలోని 13 జిల్లాల్లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

విజయవాడ మార్చ్ 28 మనం ప్రతినిధి రాష్ట్రంలోని 13 నూతన జిల్లాల్లో ఏర్పాటు చేయబోయే చైల్డ్ వెల్ఫేర్ కమిటీలలో ఛైర్ పర్సన్లు, మెంబర్లు, జువైనల్ జస్టిస్ బోర్డులలో (బాలల న్యాయ మండలులలో) సోషల్ వర్కర్ మెంబర్లుగా సేవలు అందించుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు బాలల సంక్షేమము, సంస్కరణల సేవలు మరియు వీధి బాలల సంక్షేమ శాఖ సంచాలకులు ఎం. వేణుగోపాల్ రెడ్డి ఐఏఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను నిర్దేశిత ప్రొఫార్మాలో వారి అర్హత ధృవీకరణ పత్రాల నకళ్ళతో పాటు 9 ఏప్రిల్ 2025 లోపు విజయవాడలోని ఈ శాఖ డైరక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. విద్యార్హతలు, అనుభవము, ఎంపిక విధానం, ఇతర వివరాలకు వెబ్ సైట్ ను సందర్శించాల్సిందిగా సూచించారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్ పోస్టుల ద్వారా మాత్రమే పంపాలని, ఈ మెయిల్స్ ద్వారా పంపిన దరఖాస్తులు లేదా అసంపూర్తి దరఖాస్తులు అంగీకరింపబడవన్నారు.

## మార్చి 30న ఉగాది రోజన పి-4 విధానం ప్రారంభం

**సమాజంలో పేదరిక నిర్మూలనే లక్ష్యం**

**విజయవాడలో ఆదివారం సా.5.00%అ%గంటల నుంచి ముఖ్యమంత్రిచే ప్రారంభం**

**- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**



రాజమండ్రి మార్చ్ 28 మనం బ్యూరో సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది వారి ద్వారా అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుండి పైకి తీసుకురావాలనే ఒక మంచి ఆశయంతో పి-4 కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు.



**స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయం సమీపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థాయిలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని తెలియ చేశారు. ప్రభుత్వ,ప్రవేట్,ప్రజల, భాగస్వామ్యంతో సమాజం లోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ4 విధానంపై ప్రభుత్వం ప్రజల నుంచి సూచనలు,సలహాలు స్వీకరించడం జరుగుతోందన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉగాది పర్వదినం నాడు జిల్లా నుంచి స్వయం సహాయక సంఘాలు, విద్యార్థులు, రైతులు, ఉపాధి కూలీలకు పి.4 పై వివరించి , ఆహ్వానించి ప్రత్యేక బస్సులు ద్వారా వారిని అమరావతి పి-4 ప్రారంభోత్సవ వేదిక వద్దకు తీసుకురావాల్సి ఉంటుందన్నారు. ఇందుకు అవసరమైన ఆర్టీసు బస్సులను , ఇద్దరు డ్రైవర్లను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. బస్సులు ద్వారా కార్యక్రమానికి తీసుకువచ్చే వారిని సురక్షితంగా వారి గమ్య స్థానాలకు తిరిగి చేర్చేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలన్నారు. నోడలు అధికారి ఆధ్వర్యంలో ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారిని , పోలీస్ సిబ్బందిని నియమించాలని కలెక్టర్ ప్రశాంతి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, అదరపు ఎస్పీ ఏవి సుబ్బరాజు, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, జిల్లా ముఖ్య కార్యనిర్వణగా అధికారి ఎల్ . అప్పలకొండ, డిఆర్డిఏ పిడి ఎన్విఎస్ మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, డిఐపిఆర్ఓ సిహెచ్ శ్రీనివాస్, డ్వామా పిడి ఎం నాగమల్లేశ్వరరావు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మనం ఎదుగుదాం..

# మన చుట్టూ ఉండే వారిని ఎదిగేలా చేద్దాం





**జిల్లా స్థాయి అధికారిక ఇఫ్తార్ విందు కార్యక్రమం లో పాల్గొన్న కలెక్టర్ పి ప్రశాంతి**

**హాజరైన శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎస్పీ డి నరసింహా కిషోర్, జెసి చిన్న రాముడు**

రాజమండ్రి మార్చ్ 28 మనం బ్యూరో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు, మత పెద్దలకు , ఇక్కడ హాజరైన ప్రతీ ఒక్కరికీ, జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు.శుక్రవారం సాయంత్రం స్థానిక పందిరి ఫంక్షన్ హాల్ లో జిల్లా స్థాయి ఇఫ్తార్ విందు కార్యక్రమం లో స్థానిక శాసన సభ్యులు, ఎస్పీ లతో కలిసి ఉపవాస దీక్ష విరమింప కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఇఫ్తార్ విందు ఉపసంహారణ కేవలం ఉపవాస దీక్ష విరమింప చెయ్యడం కాదు , మనకి ఉన్నదాన్ని మరొకరితో పంచుకోవడం అన్న సందేశం ఇవ్వడం జరిగిందన్నారు. దైవంపై నమ్మకం కలుగ చేసే గొప్ప గ్రంథం ఖురాన్ అన్నారు. మనకు జీవితాన్ని ఇచ్చిన దేవుడును ప్రార్థన చేయడం ద్వారా ప్రతి రోజు ఐదుసార్లు గుర్తుకు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా దాతృత్వం యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పే మాసం రంజాన్ అన్నారు. మనకు ఉన్నది ఐదుగురితో పంచుకోవడం, హజ్ యాత్ర చెయ్యడం ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే విషయాలు అన్నారు. రంజాన్ మాసం ఇచ్చే గొప్ప పిలువు దాతృత్వం అన్నారు. అదే స్ఫూర్తితో రంజాన్ మాసంలో రాష్ట్ర ప్రభుత్వం పి 4 కార్యక్రమానికి నాంది పలికిందన్నారు. సంఘటితంగా ఉంటే మనం అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు, పేదరికం లేని సమాజ స్థాపన సాధ్యం అన్నారు. ఇటువంటి ఒక మంచి కార్యక్రమం లో నన్ను కూడా పాల్గొనే అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాజమహేంద్రవరం సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. క్రమశిక్షణ దాతృత్వం తో ముస్లిం సోదరులందరూ అల్లా ఆశీస్సులతో కొరకు ఈ రంజాన్ మాసంలో ఎంతో పవిత్రముగా ఉపవాస దీక్షలను చేస్తారన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ ప్రవక్తను గుర్తు చేసుకోవాలన్నారు. నగరంలో నెల రోజులుగా పవిత్రమైన రంజాన్ మాసంలో ప్రతి మసీదులో రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందన్నారు. మైనార్టీల అభివృద్ధి అభ్యున్నతి కొరకు రు. 1300 కోట్లు అదనంగా కలుపుకొని మొత్తం రు. 5300 కోట్లు వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించిందన్నారు. 2014-2019 అప్పటి శాసనమండలి సభ్యులు ఆదిరెడ్డి అప్పారావు గారు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రు. 5 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. తాడితోట మసీదు వద్ద రు.3 లక్షల రూపాయలు తన సొంత ఖర్చుతో షెడ్డును నిర్మించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 46 డివిజన్లో ఐఎస్ఆర్ మసీదు వద్ద కూడా రు. 7 లక్షల రూపాయలతో షెడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు. ముస్లిం మైనార్టీ సోదరుల అభ్యున్నతి కొరకు వారు తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతమయ్యే దిశగా శాసనసభ్యులుగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా మరొకసారి ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారురాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరి మాట్లాడుతూ రంజాన్ మాసం ఉపవాస దీక్షలో ఉన్న పెద్దలందరినీ కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు విజయవాడ లో నిర్వహించిన ఇఫ్తార్ ఇందు కార్యక్రమంలో పాల్గొని మైనారిటీ సోదరుల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా జిల్లాలో కూడా ఇఫ్తార్ ఇందు కార్యక్రమాన్ని ప్రభుత్వ పరంగా నిర్వహించుకుంటున్న మన్నారు . మతం అనేది విశ్వాసం, నమ్మకం అన్నారు. ముస్లింలకు కురాన్, క్రిస్టియన్ కు బైబిల్, హిందువులకు భగవద్గీత గా వున్న అన్ని మత గ్రంథాల సారాంశం మంచిని బోధించడమే అని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో అనేక కులాలు అనేక మతాలు ఉన్నప్పటికీ మనమందరం ఐకమత్యంగా ఉండి రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులను కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. రంజాన్ సందర్భంగా మరొకసారి ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, సహనానికి, తోటి వారికి తనకి ఉన్నదాన్ని పంచడం అనే గొప్ప సందేశం ఇచ్చే రంజాన్ మాసం స్ఫూర్తి కలిగిస్తోందని అన్నారు. ప్రతి ఒక్క ముస్లిం సోదరీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎస్పీ డి నరసింహా కిషోర్ మాట్లాడుతూ, సమాజం యొక్క మంచిని కోరుకుంటూ సమాజ శ్రేయస్సు ఆకాంక్షించే విధంగా రంజాన్ ఉపవాస దీక్ష కార్యక్రమం స్ఫూర్తి కలిగిస్తోందని అన్నారు. అజ్మీర్ దర్గా వద్ద జరిగే కార్యక్రమంలో సుమారు 70 నుంచి 80 వేల మంది పాల్గొన్నా, ఒక్క కానిస్టేబుల్ లేకుండా అక్కడ క్రమశిక్షణ కలిగిన తీరును ప్రదర్శించడం ఎంతో స్ఫూర్తి ఇచ్చినట్లు తెలిపారు.ఈ వేడుకలలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఎస్పి, డి. నరసింహ కిషోర్, జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఆర్డీవో లు ఆర్ కృష్ణ నాయక్, రాజాన గరం, రాజ మహేంద్రవరం అర్బన్, రూరల్ ఎమ్మెల్యేలు బత్తుల రామకృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చ య్య చౌదరి, యం. డి. అబ్దుల్లా, ఎస్. కె. అమీర్ రాజా, బషీర్ భాయ్, రో యల్ మజ్జిద్ గురు వు, మహ బూబ్ ఖాన్, మహ బూబ్ జానీ బాషా ఖాన్, జానీ భాయ్ తదితరులు పాల్గొ న్నారు.